

దుకాణంలో వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం

# ఎలక్ట్రికల్ షాపులో చోరీ

### రూ.2.3లక్షల నగదు మాయం

వర్ధన్నపేట, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్ షాపులో చోరీ జరిగిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. పోలీసులు, బాధితుడి కథనం ప్రకారం.. అంబేద్కర్ సెంటర్‌లో ఎలక్ట్రికల్ షాపు నడుపుతున్న రాజ్‌పుత్ జగ్‌మోహన్ వ్యాపార లావాదేవీలకు సంబంధించిన రూ.2.3లక్షలను కౌంటర్‌లో ఉంచి తాళం వేసి గురువారం రాత్రి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం తిరిగి షాపునకు వచ్చే సరికి కౌంటర్‌కు వేసిన తాళం పగులగొట్టి ఉన్నది. అందులో డబ్బులు కనిపించలేదు. దుకాణం వెనుక భాగంలో ఉన్న తలుపులకు వేసి ఉన్న తాళం పగులగొట్టి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. పోలీసులు దుకాణానికి చేరుకొని పరిశీలించగా, ఆగంతకులు సీసీ కెమెరాలను కూడా ధ్వంసం చేసినట్లు గుర్తించారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఆదరించాలి

- బీఆర్‌ఎస్ సర్కారుతోనే రైతులు, వ్యాపారుల అభివృద్ధి
- ఐటీ శాఖ మంత్రి కేటీఆర్




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

కాశీబుగ్గ, అక్టోబర్ 6 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కోరారు. శుక్రవారం సాయంత్రం లక్ష్మీపురంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాంబర్ వజ్రోత్సవాలు జరుపుకున్నందున అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వాలు రైతులు, వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశాయని గుర్తు చేశారు. తొమ్మిదేళ్లలో కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బీఆర్‌ఎస్ పార్టీని బలపర్చాలన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగలేదని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రైతులు అన్ని విధాలా అభివృద్ధి చెంది రైతులు, వ్యాపారులు సంపన్నులుగా మారుతారని చెప్పారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్, చాంబర్ ప్రధాన కార్యదర్శి మడూరు వేద ప్రకాశ్, చాంబర్ కార్యవర్గం, వివిధ సెక్షన్ల వ్యాపారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్‌ను బొమ్మినేని రవీందర్‌రెడ్డి శాలువాతో సత్కరించారు.



మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కేయూ జాక్ నాయకులు



ఆశ వర్కర్లతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

## మంత్రి కేటీఆర్‌ను కలిసి కేయూ జాక్ నాయకులు

మడికొండ, అక్టోబర్ 6 : నగర పర్యటనకు విచ్చేసిన ఐటీ మంత్రి కేటీఆర్‌ను మడికొండలో కాకతీయ యూనివర్సిటీ జాక్ నాయకులు సీపీ రంగనాథ్ సమక్షంలో కలిశారు. పీహెచ్‌డీ కేటగిరీ-2లో జరిగిన అవకతవకలపై వారు మంత్రికి వివరించారు. వీసీ, రిజిస్ట్రార్, డీన్‌లు అవినీతికి పాల్పడినట్లు పక్కా ఆధారాలను కూడా సీపీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. స్పందించిన కేటీఆర్ విద్యార్థులపై జరిగిన దాడులకు సారీ చెప్పారు. అలాగే విద్యార్థులపై పెట్టిన కేసులను వెనక్కు తీసుకోవాలని సీపీని ఆదేశించారు. తక్షణమే వాకాటి కరుణ, లింబాద్రితో చర్చించి కమిటీ వేసి అర్హులైన విద్యార్థులకు సూపర్ న్యూమరీ కింద పీహెచ్‌డీలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో జాక్ నాయకులు ఇట్టబోయిన తిరుపతియాదవ్, గుగులోత్ రాజునాయక్, ఆరెగంటి నాగరాజు, మేడ రంజిత్, మంద వీరస్వామి, మాచర్ల రాంబాబు, మొట్ల మనోహర్, పాషా, శంకర్, రాజేశ్ ఉన్నారు.

### ఆశ వర్కర్లకు న్యాయం జరిగేలా చూస్తా..

మంత్రి కేటీఆర్‌ను ఆశ వర్కర్లు కలిసి ఫిక్స్‌డ్ షాలరీ, హెల్త్‌కార్డులు, ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరడంతో స్పందించిన మంత్రి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కరోనా కాలంలో మీరు చేసిన సేవలను గుర్తించామని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో జీతాలు ఇస్తున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీలు రెచ్చగొడితే మీరు ధర్నాలు చేయకండని సూచించారు. త్వరలోనే మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఆశాలు స్వర్ణలత, శ్రీవాణి, శోభ, రజిత ఉన్నారు.

# వరంగల్‌కు ఏసీబీ కోర్టు

### ఉమ్మడి జిల్లాలో మరో నాలుగు కొత్త కోర్టులు

వరంగల్ లీగల్, అక్టోబర్ 6 : ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రత్యేక ఏసీబీ కోర్టును మంజూరు చేస్తూ ప్రభుత్వ న్యాయ కార్యదర్శి తిరుపతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కోర్టుతో పాటు హనుమకొండకు అదనపు జిల్లా కోర్టు, మరో సబ్ కోర్టును మంజూరు చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నర్సంపేట, జనగామలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు కూడా ఏర్పాటు చేయనున్నారని తెలిపారు.

హైదరాబాద్ తర్వాత అత్యధిక సంఖ్యలో న్యాయస్థానాలు, న్యాయవాదులు ఉన్న వరంగల్‌లో ప్రత్యేక ఏసీబీ కోర్టును నెలకొల్పాలని దశాబ్దాలుగా ఇక్కడి న్యాయవాదులు కోరుతున్నారు. ఇక్కడే న్యాయవాదిగా కొనసాగిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ప్రత్యేక చొరవ చూపించి ఇక్కడి న్యాయవాదుల కలను నిజం చేశారు. ఏసీబీ కోర్టు రావడం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఖమ్మం న్యాయవాదులు, కక్షిదారులకు ఉపయోగకరంగా ఉంటుంది. వరంగల్ జిల్లాకు ఏసీబీ కోర్టును సాధించిన వినోద్‌కుమార్‌ను న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసం రూ.100 కోట్లు కేటాయించడమే కాక రాష్ట్ర వ్యాప్తంగా 57 నూతన కోర్టులను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బార్ కౌన్సిల్ మాజీ సభ్యుడు ముద్దసాని సహోదరరెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు నీలా శ్రీధర్ రావు, బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్దన్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జనార్దన్ గౌడ్, వద్దిరాజు గణేశ్, వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద మోహన్, గవర్నమెంట్ ప్లీడర్ శ్యామ్ సుందర్ రావు, సోమేశ్వర రావు, వినోద్ కుమార్, వసంత్ కుమార్ ధన్యవాదాలు చెప్పారు.

## మెట్ట వరి సాగుపై ప్రోత్సహించాలి : కలెక్టర్ ప్రావీణ్య




వరి పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

నల్లబెల్లి, అక్టోబర్ 6 : వినూత్న పద్ధతుల్లో రైతులు పంటలు సాగు చేయడం అభినందనీయమని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మండలంలోని కన్నారావుపేటలో ఏర్పాటు చేయనున్న హార్టికల్చర్ రీసోర్స్ సెంటర్ శంకుస్థాపనకు వచ్చిన ఆమె గ్రామంలో మెట్ట వరి సాగు పద్ధతిలో సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ పద్ధతిలో వరి పైరు ఏపుగా ఎదిగి దిగుబడి సైతం ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ వరి సాగు చేసిన రైతును అభినందించారు. కార్యక్రమం జిల్లా ఉద్యన శాఖ అధికారి శ్రీనివాస్, నర్సంపేట ఏడీఏ శ్రీనివాస్‌రావు, ఏవో పరమేశ్వర్ పాల్గొన్నారు.

## ఒకే గ్రామంలో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు



అనిల్



శివ



భరత్‌చంద్ర

శాయంపేట, అక్టోబర్ 6 : పేదింటి బిడ్డలు ప్రభుత్వ కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించారు. మండలంలోని పెద్దకోడెపాక గ్రామం నుంచి ముగ్గురు యువకులు అమ్మ శివ, కోగిల భరత్ చంద్ర, కోగిల అనిల్ పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన అనిల్ తండ్రి అంకూస్ పరకాల గ్రేన్ మార్కెట్లో హమాలీ గా పని చేస్తున్నాడు. శివ మొదటి ప్రయత్నంలోనే ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. ఇతడి తల్లి రాజేశ్వరి, తండ్రి రవి వ్యవసాయం చేస్తున్నారు. భరత్‌చంద్ర రెండో ప్రయత్నంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. తండ్రి భిక్షపతి కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RENT



★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212.
NTW-321567

WANTED




★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516.
NT-318390

PLOT FOR SALE



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్.
NT-317956

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565